క్లుప్తంగా

సేవా సంస్థకు కుర్చీలు అందజేత

నాగాయలంక: గ్రామంలో ప్రతినెలా సీనియర్ సిటిజన్స్‌కు ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న స్థానిక సుదర్శి మానవతా సేవా సంస్థకు వారి సేవా నిరతిని గుర్తిస్తూ దాత పిరాటి సాంబశివరావు 45 కుర్చీలను బహూకరించారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని కుర్చీలను సాంబశివరావు శుక్రవారం సంస్థ నిర్వాహకులు తలశిల రఘుశేఖర్, కనిగంటి వెంకట నారాయణలకు అందజేశారు.

'ధర్మంపై దాడిని ఆర్‌ఎస్‌ఎస్ సహించదు'

బంటుమిల్లి: సనాతన ధర్మంపై దాడిని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్(ఆర్‌ఎస్‌ఎస్) చూస్తూ ఊరుకోదని ఆ సంస్థ విజయవాడ విభాగ్ ప్రచారక్ నవీన్ అన్నారు. మండల పరిధి అర్తమూరు ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన ఆర్‌ఎస్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆర్‌ఎస్‌ఎస్ స్థాపించి 100 ఏళ్లు పూర్తి చేసుకుందని గుర్తు చేశారు. కార్యక్రమంలో స్థానిక విద్యావేత్త, న్యూఢిల్లీ ఐఐటీ ప్రొఫెసర్ మోదుగుమూడి యోగేశ్వరరావు, మండల కార్యవాహ మాటూరు వెంకటరత్నం, అర్తమూరు ఉప మండల కార్యవాహ బాలయ్య, పలు గ్రామాల స్వయం సేవకులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి దాతల సహకారం అపూర్వం

కొక్కిలిగడ్డ(మోపిదేవి): గ్రామీణ ప్రాంతాల్లో విద్యాభివృద్ధికి అవసరమైన మౌలిక సౌకర్యాల కల్పనకు దాతలు అందిస్తున్న ఆర్థిక సహకారం అపూర్వమని నియోజకవర్గ యువ నాయకులు మండలి వెంకట్రామ్ అన్నారు. కొక్కిలిగడ్డలో జెడ్పీ స్కూల్‌కు రెండంతస్తుల అదనపు తరగతి భవన సముదాయ నిర్మాణ పనులకు శంకుస్థాపన, నూతన డ్రైనేజీ నిర్మాణానికి గ్రామ పంచాయతీ వద్ద భూమిపూజను ఆయన శుక్రవారం చేశారు. అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీపీ రావి దుర్గావాణీ, మాజీ సీడీసీ చైర్మన్ రావి నాగేశ్వరావు, జెడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, నలిని దంపతులు, పలు గ్రామాల సర్పంచ్‌లు, మండల కో–ఆప్షన్ సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్లు, ఎంపీటీసీ సభ్యులు, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ

చిలకలపూడి(మచిలీపట్నం): మండలంలోని కొత్తపూడి గ్రామం వద్ద రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో శుక్రవారం ఇరువురికి గాయాలయ్యాయి. వీరిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉండడంతో స్థానికులు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

బ్లోసమ్స్ స్కూల్‌కు ఎక్సలెన్స్ అవార్డు

మచిలీపట్నం టౌన్: అసోసియేషన్ ఆఫ్ ఇండియన్ ప్రిన్సిపల్స్ (ఏఐపీ) ఆధ్వర్యంలో నిర్వహించిన క్వాలిటీ ఇన్ ఎర్లీ చైల్డ్ హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ పరిశీలనలో నగరానికి చెందిన బ్లోసమ్స్ స్కూలు ఎక్సలెన్స్ అవార్డుకు ఎంపికైనట్లు ఆ స్కూల్ నిర్వాహకురాలు కన్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ అవార్డును ఆదివారం న్యూఢిల్లీలో జరిగే కార్యక్రమంలో తాను అందుకోనున్నట్లు వివరించారు. దేశంలో 33 వేల ప్రీ స్కూల్స్ ఈ పోటీల్లో పాల్గొనగా తమ స్కూలు ముందు వరుసలో ఉండడం గర్వకారణంగా ఉందన్నారు.

పాఠ్య పుస్తకాలు పంపిణీ

పెడన: మండల పరిధిలోని పాఠశాలలకు శుక్రవారం సెమిస్టర్–2 పాఠ్య పుస్తకాలను ఆయా పాఠశాలల హెచ్‌ఎంలకు అందజేసినట్లు ఎంఈవో–2 వైవీ హరనాథ్ తెలిపారు. ఎంఈవో కార్యాలయంలో హెచ్‌ఎంలకు ఆయన పాఠ్య పుస్తకాలను అందజేశారు. ఎంఈవోతో పాటు సీఆర్పీలు కార్యక్రమంలో ఉన్నారు.


కొక్కిలిగడ్డలో శ్రీభ్రమరాంబగా దుర్గామాత


రాజరాజేశ్వరీ దేవిగా విశ్వనాథపల్లి నాంచారమ్మ


దత్తాశ్రమంలో రాజరాజేశ్వరీ దేవి


సామూహిక కుంకుమార్చనలో మహిళలు

ఊరూవాడా విజయదశమి వేడుకలు

మచిలీపట్నం, పెడన, అవనిగడ్డ నియోజకవర్గాలలో విజయదశమి వేడుకలను గురువారం అట్టహాసంగా నిర్వహించారు. దసరా శరన్నవరాత్రులను పురస్కరించుకుని చివరి రోజు దుర్గమ్మ శ్రీ రాజరాజేశ్వరీ దేవిగా భక్తులకు అభయమిచ్చారు. భక్తిప్రవత్తులతో నిర్వహించిన కుంకుమార్చనలో మహిళలు అశేషంగా పాల్గొన్నారు. సాయంత్రం నిర్వహించిన శమీ పూజలో నిష్ఠగా పాల్గొన్న భక్తులు 'శమీ శమయితే పాపం.. శమీ శత్రు వినాశనీ' శ్లోకం చదువుతూ జమ్మి చెట్టు చుట్టూ ప్రదక్షిణలు చేశారు. రాత్రి అమ్మవారి గ్రామోత్సవం కనులపండువుగా సాగింది. డప్పు వాయిద్యాలు, మేళ తాళాలు, కాళీ నృత్యాలు, చిన్నారుల కోలాటాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి. పలు దేవాలయ ప్రాంగణాల్లో అన్నప్రసాద వితరణను నిర్వాహకులు ఏర్పాటు చేశారు. – సాక్షి నెట్‌వర్క్


చల్లపల్లిలో ఆకట్టుకున్న కాళీ నృత్యం


శ్రీకాకుళంలో ఎస్‌వీ సుబ్రహ్మణ్యం, ఆరణి శ్రీనివాస్, వీరోస్ గోపాల సత్కారం


మోపిదేవిలో గ్రామోత్సవం


పాశ్వాపురం ఆంజనేయస్వామి ఆలయంలో శమీ పూజ

ఉన్నత చదువులకు ఆర్థిక సాయం



మచిలీపట్నం టౌన్: మచిలీపట్నం పరిసర ప్రాంతాల్లో గల ఆది వెలమ సామాజిక వర్గానికి చెందిన పేద విద్యార్థులకు డాక్టర్ పీవీఆర్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు డాక్టర్ పిల్లారిశెట్టి వెంకట రమేష్‌బాబు శుక్రవారం ఆర్థిక సహాయాలను అందజేశారు. స్థానిక బలరామునిపేటలోని ఆది వెలమ సంఘ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో ఆ సంఘ అధ్యక్షుడు పిల్లారిశెట్టి శ్రీనివాసరావుతో కలిసి ఆయన విద్యార్థులకు రూ.1.80 లక్షల విలువైన చెక్కులను 9 మంది విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు పిల్లారిశెట్టి ప్రసాద్, సత్యనారాయణ, పరిమి అప్పలస్వామి, మాదిరెడ్డి ఈశ్వర్, ప్రతాప్, వందంశెట్టి సూర్య కుమార్, ఉమామహేశ్వరి పాల్గొన్నారు.

పాఠశాలలో చోరీ

పెడన: పట్టణంలోని 16వ వార్డులో గల మిక్స్‌డ్ ఉర్దూ ఎంపీపీ పాఠశాలలో చోరీ ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పాఠశాలకు దసరా సెలవులు ఇవ్వడంతో తాళాలు వేశారు. సెలవుల అనంతరం శుక్రవారం ఉదయం పాఠశాలకు వచ్చిన హెచ్‌ఎం తాళాలు తీసి ఉండడం గమనించి లోపల పరిశీలించారు. లోపల ఉన్న గ్యాస్ సిలిండర్, పొయ్యి, విద్యార్థులు చేతులు వాష్ చేసుకునే ట్యాప్‌లు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించినట్లు తెలిపారు. హెచ్‌ఎం సుల్తానా ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఘనంగా గాంధీ జయంతి


గాంధీజీ విగ్రహానికి పూలమాల వేస్తున్న మంత్రి కొల్లు రవీంద్ర


గాంధీజీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న గూడవల్లి నాగరాజు

మచిలీపట్నం టౌన్: జాతిపిత జయంతి కార్యక్రమాన్ని గురువారం నగరంలో పలు ప్రాంతాల్లో నిర్వహించారు. స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం సెంటర్లో ఉన్న గాంధీ విగ్రహానికి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర, డి.సి.ఎం ఎస్ చైర్మన్ బండి రామకృష్ణ తదితర నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. భాస్కరపురంలోని గాంధీజీ విగ్రహానికి వైఎస్సార్ సీపీ నగర ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ గూడవల్లి నాగరాజు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

పెడన: జాతిపిత ఆశయాలు నేటి తరానికి ఆదర్శనీయమని మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి అన్నారు. గురువారం గాంధీ జయంతిని పురస్కరించుకుని మున్సిపల్ కార్యాలయంలో జాతిపిత చిత్రపటానికి, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్‌లోని గాంధీ విగ్రహానికి, మున్సిపల్ పార్కులో డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీనియర్ కౌన్సిలర్ కటకం ప్రసాద్, పిచ్చిక సతీష్‌బాబు, మున్సిపల్ మేనేజర్ ఎం.రాజా, వైఎస్సార్ సీపీ నాయకులు కోమట్ల అనిల్‌కుమార్, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గాంధీజీ చిత్రపటానికి మండల పరిషత్ ప్రత్యేక ఆహ్వానితులు రాజులపాటి అచ్యుతరావు, ఎంపీడీవో అరుణకుమారి, ఏవో శివకుమార్ తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

మోపిదేవి: గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహదూర్ శాస్త్రి జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో గాంధీ, లాల్ బహదూర్‌శాస్త్రి చిత్రపటాలకు తహసీల్దార్ ఎం.హరనాథ్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆర్యవైశ్య కల్యాణ మండపం వద్ద గాంధీ, శాస్త్రి విగ్రహాలకు గ్రామ ప్రముఖులు నివాళులర్పించారు. కార్యక్రమాల్లో డీటీ వాణీ, వీఆర్‌వోలు, వీఆర్‌ఏలు, గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణీ, రావి రత్నగిరి, నడకుదుటి జనార్దనరావు, తదితరులు పాల్గొన్నారు.

నాగాయలంక: మండల ఆర్య వైశ్య సంఘం ఆధ్వర్యంలో స్థానిక కన్యకా పరమేశ్వరీ షాపింగ్ కాంప్లెక్స్ ప్రాంగణంలో జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న స్థానిక సంఘం అధ్యక్షుడు, ఆర్యవైశ్య రత్న చిట్టా సాంబశివరావు గాంధీజీ విగ్రహానికి, మునగాల మోహన్‌రావు పొట్టి శ్రీరాములు విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు చిట్టా శివనాగేశ్వరరావు, చిట్టా వీర అన్నపూర్ణయ్య, దేసు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.


నివాళులర్పిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ నాగకుమారి


నివాళులర్పిస్తున్న తహసీల్దార్ హరనాథ్


నాగాయలంకలో నివాళులర్పిస్తున్న నాయకులు

సబ్‌జైలులో


సబ్‌జైలులో నివాళులర్పిస్తున్న జిల్లా ప్రధాన న్యాయమూర్తి గోపి

చిలకలపూడి(మచిలీపట్నం): నగరంలోని సబ్‌జైలులో గాంధీ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.గోపి మహాత్మ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో న్యాయసేవాధికార సంస్థ జిల్లా కార్యదర్శి కేవీ రామకృష్ణయ్య, జిల్లా ప్రభుత్వాసుపత్రి ఆర్‌ఎంవో డాక్టర్ నిరంజన్, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ చీలి ముసలయ్య, జైలు సూపరింటెండెంట్ పిళ్లా రమేష్, డెప్యూటీ జైలర్ డి.మాలిబాబు తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవుల సంక్షేమానికి వైఎస్సార్ సీపీ ప్రభుత్వం కృషి

మచిలీపట్నం టౌన్: క్రైస్తవుల సంక్షేమానికి గత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం ఎంతో కృషి చేసిందని ఆ పార్టీ క్రిస్టియన్ మైనార్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు గొల్లపల్లి జాన్‌వెస్లీ అన్నారు. నగరంలోని రామానాయుడుపేటలోని పార్టీ కార్యాలయంలో గురువారం క్రిస్టియన్ మైనార్టీ విభాగం కృష్ణాజిల్లా సమావేశం నిర్వహించారు. సమావేశానికి ఆ సంఘ జిల్లా అధ్యక్షుడు కల్రే మహతి ప్రసాద్ అధ్యక్షత వహించగా జాన్‌వెస్లీ ప్రసంగించారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి క్రైస్తవుల సంక్షేమానికి పాటుపడ్డారని అన్నారు. సమావేశంలో రాష్ట్ర క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ జక్కుల ఆనంద్‌బాబు (జానీ), పార్టీ క్రిస్టియన్ మైనార్టీ విభాగ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.


పేర్ని నానిని మర్యాద పూర్వకంగా కలిసిన జాన్‌వెస్లీ

తొలుత జాన్‌వెస్లీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), ఆ పార్టీ నియోజకవర్గ సమన్వయ కర్త పేర్ని కృష్ణమూర్తి (కిట్టు)లను మర్యాదపూర్వకంగా కలిశారు.

మైక్రో ఫిల్టర్ బెడ్స్ సిస్టమ్ పనులకు భూమిపూజ

నాగాయలంక: స్థానిక గ్రామ పంచాయతీ పరిధిలోని ఓఎన్‌జీసీ చమురుక్షేత్రం కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులు (సీఎస్‌ఆర్ ఫండ్స్) రూ.14.8లక్షల వ్యయంతో చేపట్టిన రక్షిత మంచి నీటి పథకం మైక్రో ఫిల్టర్ బెడ్స్ సిస్టమ్ నిర్మాణ పనులకు ముఖ్యఅతిథిగా హాజరైన అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ శుక్రవారం భూమిపూజ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. ఓఎన్‌జీసీ లాంటి సంస్థలు తమ సైట్‌ల పరిధిలోని గ్రామాల అభివృద్ధిపై నిర్లక్ష్యం వహించరాదని పేర్కొన్నారు. అధ్యక్షత వహించిన గ్రామ సర్పంచ్ అంబటి శ్యామ్‌ప్రసాద్ పలు అభివృద్ధి పనులకు సంబంధించిన వినతిపత్రాన్ని సంస్థ సైట్ చీఫ్ ఇంజినీర్ మహేష్‌కు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అంబటి శ్రీహరిప్రసాద్, ఏఎంసీ చైర్మన్ కొల్లూరు వెంకటేశ్వరరావు, ఎమ్మెల్యే కుమారుడు మండలి వెంకట్రామ్(రాజా), టీడీపీ నియోజకవర్గ పరిశీలకుడు కనపర్తి శ్రీనివాసరావు, మెండు లక్ష్మణరావు(చంటి) తదితరులు పాల్గొన్నారు. అంతకు ముందు రేమాలవారిపాలెంలోని నాగాయలంక మార్కెట్ యార్డు ఆవరణలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ సదస్సులో ఎమ్మెల్యేతో పాటు కమర్షియల్ డిప్యూటీ కమిషనర్ స్వరూపరాణి, ఏఎంసీ చైర్మన్ వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. సదస్సులో రైతులకు అవగాహన కల్పించారు.


భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే బుద్ధ ప్రసాద్

పారిశుద్ధ్య కార్మికులకు సన్మానం

మచిలీపట్నం టౌన్: స్వచ్ఛతా హి సేవ–2025 కార్యక్రమంలో భాగంగా స్థానిక నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద మహాత్మాగాంధీ, లాల్‌బహదూర్ శాస్త్రి జయంతి కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ బాపిరాజు మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఐదుగురు పారిశుద్ధ్య కార్మికులు, మరో ఐదుగురు శానిటేషన్ అండ్ ఎన్విరాన్మెంట్ కార్యదర్శులను ఆయన ఘనంగా సన్మానించారు. కర్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ ఎం.గోపాలరావు, సచివాలయ కార్యదర్శులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

మోపిదేవి: స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికులుగా పని చేస్తున్న నలుగురికి శుక్రవారం గ్రామ సర్పంచ్ నందిగం మేరీరాణీ యూనిఫాం అందజేశారు. గ్రామ కార్యదర్శి రామకోటేశ్వరావు, నందిగం అభిషేకరావు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.


సన్మాన కార్యక్రమంలో కమిషనర్ బాపిరాజు

సంక్షిప్తం

- **విధుల్లో నిర్లక్ష్యం చూపిన సిబ్బందిని తొలగించాలి**

శ్రీకాకుళం(ఘంటసాల): వేల రూపాయలు ఖర్చు చేసి ఉపాధి హామీ పథకం ద్వారా ప్రజా ప్రతినిధులు నాటిన మొక్కల్లో ఒక్కటి కూడా కనిపించకపోవడంతో శ్రీకాకుళం సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, ఎంపీటీసీ తాడికొండ వెంకటేశ్వరరావు(చిన్నా)లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘంటసాల మండలం శ్రీకాకుళం సచివాలయంలో గురువారం ఉపాధి హామీ పథకంపై గ్రామ సభ నిర్వహించి వారు మాట్లాడారు. గ్రామ సభకు మండల స్థాయి అధికారులు రాకపోవడంతో ఫీల్డ్ అసిస్టెంట్ చెప్పే సమాధానాలకు ప్రజా ప్రతినిధులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ శీలం శ్రీనివాస్, వార్డు సభ్యులు టి.పవన్ కుమార్, పంచాయతీ కార్యదర్శి జి.శ్రీనివాసరావు, వీఏవో సమాధానం, గ్రామస్తులు పాల్గొన్నారు.

- **మాజీ సర్పంచ్ రావి బాబూరావు మృతి**

మోపిదేవి: మోపిదేవి గ్రామ మాజీ సర్పంచ్ రావి బాబూరావు(99) అనారోగ్యంతో గురువారం సాయంత్రం మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు, దేవినేని మల్లికార్జునరావు, ఆర్టీసీ ఎండీ ద్వారకా తిరుమలరావు విడివిడిగా మోపిదేవిలో ఆయన ఇంటి వద్ద మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వారితో పాటు నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్, శీలం అశ్వినీ కుమార్, జెడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లికార్జునరావు, మాజీ సర్పంచ్ రావి నాగేశ్వరావు, రావి రత్నగిరి, నడకుదుటి జనార్ధనరావు, వైఎస్సార్‌సీపీ జిల్లా కన్వీనర్ మోర్ల శ్రీనివాసరావు, లింగం జగదీష్‌కుమార్, మండల ఎస్సీ సెల్ కన్వీనర్ చోడబత్తిన పూర్ణచంద్రరావు, బండారు సూరిబాబు, గొరిపర్తి రవికాంత్ యాదవ్, గరికిపాటి వెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

- **పంచాయతీల్లో గ్రామ సభలు**

మోపిదేవి: మండలంలోని గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్‌ల అధ్యక్షతన సాధారణ గ్రామ సభలను శుక్రవారం నిర్వహించారు. గ్రామ సభలో పలువురు తమ సమస్యలు విన్నవించారు. పలు శాఖల అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

కృత్తివెన్ను: మండలం వ్యాప్తంగా ఉపాధి హామీ పనుల గుర్తింపుపై ప్రారంభ గ్రామ సభలను శుక్రవారం నిర్వహించారు. ఆయా సభలలో ఉపాధి హామీ ఏపీవో పసుపులేటి సైదారావు, పంచాయతీ కార్యదర్శులు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు పాల్గొన్నారు.

- **కొనసాగుతున్న పీహెచ్‌సీ వైద్యుల సమ్మె**

మచిలీపట్నం అర్బన్: ఇన్‌సర్వీస్ పీజీ కోటా తగ్గింపు నిర్ణయం, ఇతర సమస్యల పరిష్కారానికి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యులు చేస్తున్న సమ్మె శుక్రవారం కొనసాగింది. సమ్మెలో భాగంగా జిల్లాలోని పీహెచ్‌సీలలో వైద్యసేవలను బహిష్కరించి, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ప్లకార్డుల ప్రదర్శన, కూటమి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకిస్తూ నినాదాలు చేశారు. ఏపీ ప్రైమరీ హెల్త్ సెంటర్స్ డాక్టర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షురాలు డాక్టర్ పి.దీప్తి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం పీహెచ్‌సీ వైద్యులను మోసం చేస్తోందని ఆరోపించారు. ధర్నాలో డాక్టర్ ప్రణయ్ సాగర్, డాక్టర్ నీరిక్షణ, డాక్టర్. తేజస్విని, డాక్టర్ సౌందర్య, డాక్టర్.దివ్య, డాక్టర్.సందీప్, డాక్టర్.సాయి సందీప్, డాక్టర్.సాయి కిరణ్, డాక్టర్. లాస్య హరిత, డాక్టర్.రియాజ్, డాక్టర్.రాజేంద్ర ప్రసాద్, డాక్టర్.శ్రావ్య, తదితరులు పాల్గొన్నారు.

- **స్వచ్ఛాంధ్ర అవార్డుకు మోపిదేవి జెడ్పీ పాఠశాల**

మోపిదేవి: రాష్ట్ర ప్రభుత్వం 17 విభాగాల్లో స్వచ్ఛ ఆంధ్ర అవార్డులను ప్రకటించారు. అందులో మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పి.జయంతి శుక్రవారం తెలిపారు.

- **బహుమతుల ప్రదానోత్సవానికి ఏర్పాట్లు**

చిలకలపూడి(మచిలీపట్నం): స్వర్ణాంధ్ర–స్వచ్ఛాంధ్ర కార్యక్రమానికి సంబంధించి బహుమతుల ప్రదానోత్సవ కార్యక్రమానికి అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో సంబంధిత అధికారులతో గురువారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. సోమవారం జెడ్పీ కన్వెన్షన్ హాలులో కార్యక్రమాన్ని సమన్వయంతో అధికారులంతా సజావుగా నిర్వహించాలన్నారు. సమావేశంలో జెడ్పీ సీఈవో కె.కన్నమనాయుడు, డెప్యూటీ సీఈవో ఆనంద్‌కుమార్, మున్సిపల్ కమిషనర్ బాపిరాజు పాల్గొన్నారు.

- **ప్రశాంతంగా ఎల్ఐసీ అసిస్టెంట్ ఏవో ప్రిలిమనరీ పరీక్ష**

పెడన: ఎల్ఐసీ అసిస్టెంట్ ఏవో ప్రిలిమనరీ పరీక్ష శుక్రవారం మండల పరిధిలోని నందమూరు శ్రీవాసవీ ఇంజినీరింగ్ కళాశాల సెంటరులో ప్రశాంతంగా జరిగినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బీఆర్‌ఎస్ రెడ్డి, సెంటర్ అడ్మిన్ పి.అశోక్ కుమార్‌లు తెలిపారు. నాలుగు షిఫ్టులకు 760 మంది అభ్యర్థులకు గానూ 460 మంది అభ్యర్థులు హాజరయ్యారని వివరించారు.

- **చెత్త సేకరణ సమర్థగా నిర్వహించాలి**

ఘంటసాల: ఇంటింటికి వెళ్లి చెత్త సేకరణను సమర్థంగా నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహన కల్పించాలని డీఎల్పీవో ఎండీ రజావుల్లా అన్నారు. మండలంలోని ఘంటసాలపాలెం గ్రామంలో ఆయన శుక్రవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. గ్రామంలో పర్యటించి పంచాయతీ నుంచి చెత్త సేకరణ చేసే వారు వస్తున్నారో లేదో అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో కె.వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి బి.అర్జునరావు, సిబ్బంది పాల్గొన్నారు.

- **బౌద్ధం మతం కాదు.. మార్గం**

మచిలీపట్నం టౌన్: బౌద్ధం మతం కాదు.. మార్గం అని ధమ్మ దజ బంతేజి ఉద్బోధించారు. గురువారం స్థానిక ఆర్టీసీ కాలనీలో నిర్వహించిన విజయదశమి ధమ్మ మహోత్సవం కార్యక్రమంలో ఆయన పాల్గొని సందేశమిచ్చారు. కార్యక్రమం అనంతరం సబ్ ట్రెజరీ అధికారి పి.శోభన్‌కు మిలింద్ ప్రశ్నలు, విశ్రాంత బ్యాంకు మేనేజర్ ఎస్.అరవింద్‌కు బుద్ధా, ధమ్మా, సీనియర్ నాయకులు మత్తే నాగరాజుకు భారత రాజ్యాంగం పుస్తకాలను ఆయన బహూకరించారు. కార్యక్రమంలో నాయకులు, అంబేడ్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొమ్మిడి విజయ్, ఎల్ఐసీ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ జాతీయ నాయకులు చెలి శోభన్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ సత్యదేవుని సామూహిక వ్రతాలు

అవనిగడ్డ: స్థానిక లక్ష్మీ నారాయణస్వామి ఆలయంలో శుక్రవారం సత్యదేవుని సామూహిక వ్రతాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఆశ్వయుజ శుద్ధ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని చేపట్టిన ఈ కార్యక్రమంలో 20 మంది దంపతులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు నరసింహస్వామి పూజా కార్యక్రమాలు నిర్వహించగా ఆలయ తరం కర్త పోతరాజు భాస్కరరావు పూజా సామాగ్రిని అందజేశారు.

జీఎస్టీ తగ్గింపుతో ఊరట

ఘంటసాల: జీఎస్టీ తగ్గింపుతో పేద, మధ్య తరగతి వర్గాలకు ఊరట కలుగుతుందని గుత్తికొండ చారిటబుల్ ట్రస్టు అధినేత గుత్తికొండ కల్యాణ్ అన్నారు. మండలంలోని తెలుగురావుపాలెంలో సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమం సచివాలయ సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, తదితరులు పాల్గొన్నారు.